మన సమగ్ర ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
ప్రజావాణి ఎప్పటి వార్తలు అప్పుడే...
5 PM
తెలుగు డైలీ
బుధవారం , ఆగస్టు 19, 2026
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
https://epaper.prajavaani.net

## వదంతులు, కట్టుకథలను నమ్మొద్దు



● 22ఎ భూములపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన

హైదరాబాద్ :22ఏ భూముల వ్యవహారంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. ప్రైవేటు భూముల యజమానులకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వబోమని స్పష్టం చేశారు. 22ఏ జాబితాలో ఉన్న భూములకు రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకున్నా.. రెవెన్యూ అధికారులు రెండు రోజుల్లో పరిశీలించి, ప్రైవేటు భూమి అయితే వెంటనే రిజిస్ట్రేషన్ చేసేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. 22ఏ భూముల వ్యవహారంలో యజమానులకు ఇబ్బందులు రాని వ్వమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటితో పాటు ఇతర ఉన్నతా ధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి, ప్రజల ఆస్తి హక్కుల పరిరక్షణకు తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని స్పష్టం చేశారు. ఆస్తులు కలిగిన వారు రిజిస్ట్రేషన్ చేసుకోవ డానికి ఎటువంటి ఆటంకాలు ఉండకుండా ప్రభు త్వం చర్యలు చేపడుతుంద న్నారు. ప్రైవేటు భూమి అయితే వెంటనే రిజిస్ట్రేషన్ చేయిం చుకోవచ్చ న్నారు. వదంతులు, కట్టుకథలను నమ్మొద్దని సూచించిన సీఎం రేవంత్ రెడ్డి.. దళారులను ఆశ్రయించొద్దన్నా రు. రిజిస్ట్రేషన్ల కోసం ఆన్‌లైన్‌లో స్లాట్ తీసుకొన్న వారి ఆస్తులు 22-ఏ జాబితాలో ఉంటే, రెవెన్యూ అధికారులు రెండు రోజుల్లో పరిశీలించి, అది ప్రైవేటు భూమి అయితే రిజిస్ట్రేషన్ వెంటనే చేస్తారని చెప్పారు రేవంత్‌రెడ్డి. జిల్లా కలెక్టర్లు 22-ఏ జాబితా భూములను క్షుణ్ణంగా పరిశీలించి, శాశ్వత పరిష్కారానికి సరైన జాబితాను రూపొందిస్తారని చెప్పారు. అందులో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలని, ఈ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రజలు తమ భూ హక్కుల విషయంలో ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్న రేవంత్‌రెడ్డి.. 22-ఏ భూముల విషయంలో దళారులు, మధ్యవర్తులను ఆశ్రయించవద్దని, పుకార్లు, కట్టు కథలను విశ్వసించవద్దని సూచించారు. ప్రజల ఆస్తి హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రైవేటు భూములకు సంబంధించి ఒక్క అంగు ళం భూమికి కూడా ఇబ్బంది రానివ్వమని భరోసా ఇచ్చారు.

## మాజీమంత్రులు హరీశ్‌రావు, తలసాని హౌస్ అరెస్ట్

●సనత్‌నగర్‌లోని టిమ్స్ ఆసుపత్రి సందర్శనకు పిలుపునిచ్చిన హరీశ్ రావు
●ముందస్తు జాగ్రత్త చర్యగా హరీశ్ రావును గృహ నిర్బంధం చేసిన పోలీసులు
●ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



హైదరాబాద్, ఆగస్టు 19 : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుకు సంబంధించిన కోకాపేట్‌లోని నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. సనత్‌నగర్‌లోని టిమ్స్ ఆస్పత్రిని సందర్శించేందుకు హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఆయనను హౌస్ అరెస్ట్ చేశారు. హరీశ్‌రావు నివాసం వద్ద పోలీసుల బందోబస్తు కొనసాగుతోంది. సనత్‌నగర్ టిమ్స్ ఆస్పత్రి సందర్శనకు సంబంధించి హరీశ్‌రావు పిలుపునివ్వడంతో పరిస్థితిని పోలీసులు పర్యవేక్షిస్తున్నారు. కోకాపేట్‌లోని ఆయన నివాసం వద్దకు పోలీసులు చేరుకోవడంతో రాజకీయ వర్గాల్లో ఈ పరిణామం చర్చనీయాంశంగా మారింది. హరీశ్‌రావు హౌస్ అరెస్ట్ వార్తతో బీఆర్ఎస్ ఆందోళన చెందుతున్నారు. మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సనత్ నగర్‌లో నూతనంగా ప్రారంభించిన టిమ్స్ హాస్పిటల్‌ను సందర్శించాలని బీఆర్ఎస్ హై కమాండ్ పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను హౌస్ అరెస్ట్ చేశారు. హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని తెలిపారు.

## బీజేపీ జాతీయ కార్యవర్గంలో తెలంగాణ నేతలకు దక్కని చోటు

●తెలంగాణ బీజేపీ నేతల మధ్య వర్గపోరు ఉందన్న రాజాసింగ్



హైదరాబాద్, ఆగస్టు 19 : ఢిల్లీకి వెళ్లి ఒకరిపై మరొకరు ఫిర్యాదులు చేసుకునే సంస్కృతి పెరిగిపోయిందని విమర్శతెలంగాణ నేతలు మారరనే నిర్ణయానికి అధిష్ఠానం వచ్చి ఉంటుందని వ్యాఖ్యబీజేపీ జాతీయ కార్యవర్గంలో తెలంగాణ నాయకులకు ప్రాతినిధ్యం దక్కకపోవడంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పార్టీలో కొనసాగుతున్న వర్గ రాజకీయాలే దీనికి ప్రధాన కారణమని ఆరోపిస్తూ, రాష్ట్ర నేతలంతా తమ వైఖరిపై ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు.నాయకుల మధ్య ఉన్న ఈ తీవ్ర విభేదాల వల్లే 'తెలంగాణ నేతలు మారరు' అనే ముగింపునకు అధిష్ఠానం వచ్చి ఉంటుందని, అందుకే ఈ నిర్ణయం తీసుకుందని వ్యాఖ్యానించారు.

## విజయ్ సర్కార్ సంచలన నిర్ణయం

● ప్రతి ఎమ్మెల్యేకి కారు, డ్రైవర్, సెక్రటరీ
●తమిళనాడులోని 234 మంది ఎమ్మెల్యేలకు సీఎం విజయ్ భారీ కానుకలు



చెన్నై: తమిళనాడులో జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని మొత్తం 234 మంది ఎమ్మెల్యేలకు ప్రభుత్వ వాహనంతో పాటు భారీగా అలవెన్సులను ప్రకటించి అందరినీ ఆశ్చర్య పరిచింది. నియోజకవర్గ పనుల కోసం ఎమ్మెల్యేలకు ఒక కారు, దాని నిర్వహణకు అవసరమైన భత్యం, అధికారిక పనుల కోసం ఒక సెక్రటరీని నియమించుకునేందుకు గ్రాంట్‌ను అందిస్తున్నట్టు అసెంబ్లీలో ముఖ్యమంత్రి విజయ్ స్వయంగా ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని సమర్థించుకుం టూ సీఎం విజయ్ మాట్లాడారు. "ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో తరచూ పర్యటించాల్సి ఉంటుంది. వారికి ప్రభుత్వ వాహ నం కేటాయించడం ద్వారా పారదర్శకమైన, అవినీతి రహి త పాలనను అందించడానికి వీలవుతుంది" అని ఆయన వివరించారు. ప్రస్తుత అసెంబ్లీలో చాలా మంది ఎమ్మెల్యేలు మొదటిసారి ఎన్నికైన వారని, వారిలో కొందరు సాధారణ ఆర్థిక నేపథ్యం నుంచి వచ్చారని, ప్రజా ప్రతినిధులుగా తమ విధులు సమర్థవంతంగా నిర్వర్తించేందుకు వారికి కారు అవసరమని విజయ్ పేర్కొన్నారు.

## విశాఖ డేటా సెంటర్లపై అవన్నీ అపోహలే

తాగునీటికి ఇబ్బంది ఉండదు



విశాఖపట్నం: విశాఖపట్నంలో ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్ల పర్యావరణ ప్రభావం, నీటి అవసరాలపై తప్పుడు ప్రచారం జరుగుతోంద ని, ఈ ఆరోపణల్లో వాస్తవం లేదని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. నేడు రాష్ట్ర శాసనసభలో ఎమ్మెల్యే లోకం నాగమాధవి అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. డేటా సెంటర్ల ఏర్పాటు నిర్ణయాన్ని ప్రభుత్వం తరఫున గట్టిగా సమర్థించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు, దేశ డేటా సార్వభౌమత్వానికి డేటా సెంటర్లు అత్యంత కీలకమని అన్నారు. విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు గూగుల్ ముందుకు రావడంతో ఇతర ఐటీ కంపెనీల నుంచి కూడా నగరానికి విస్తృతమైన ఆసక్తి వ్యక్తమవుతోందని తెలిపారు. ప్రతిపాదిత డేటా సెంటర్ల వ్యవస్థ పూర్తిస్థాయిలో 6.5 గిగావాట్ల సామర్థ్యానికి చేరుకున్నాక, ప్రస్తుత సాంకేతికత ప్రకారం ఏటా సుమారు 3 టీఎంసీల నీరు మాత్రమే అవసరమవుతుందని అంచనా వేశామని లోకేశ్ వివరించారు. భవిష్యత్తులో రానున్న అధునాతన కూలింగ్ టెక్నాలజీల వల్ల నీటి వినియోగం మరింత తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నీటిని పోలవరం ప్రాజెక్టు నుంచి పారిశ్రామిక అవసరాల కోసం కేటాయించిన వాటా నుంచే సరఫరా చేస్తామని, నగర ప్రజల తాగునీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని హామీ ఇచ్చారు.

## ఎన్టీఏలో సమూల ప్రక్షాళన.. 600 మంది నిపుణుల తొలగింపు



న్యూఢిల్లీ : ఇటీవలి వివాదాల నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) పరీక్షల నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం భారీ చర్యలు చేపట్టింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఆదేశాల మేరకు ఎన్టీఏలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఏకంగా 600 మంది నిపుణులను తొలగించి, వారి స్థానంలో కొత్త నిపుణులను నియమించనున్నారు. పరీక్షల నిర్వహణను సురక్షితంగా, పారదర్శ కంగా మార్చడమే లక్ష్యంగా ఈ సంస్కరణలు చేపడ ుతున్నారు.మంత్రి ప్రహ్లాద్ జోషి ఇటీవల ఎన్టీఏ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పరీక్షలను సజావుగా, సురక్షితంగా నిర్వహిం చేందుకు అవసరమైన అన్ని భద్రతా, మౌలిక సదుపాయాల ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎన్టీఏ డైరెక్టర్ జనరల్ చేపడుతున్న చర్యలను మంత్రికి వివరించారు. ఇప్పటికే 50 మందికి పైగా సిబ్బందిని తొలగించామని, రాబో యే రెండు మూడు వారాల్లో మరో 20 నుంచి 25 మంది కొత్త అధికారులను నియమి ంచనున్నామని తెలిపారు.

## హోటల్‌లో అగ్ని ప్రమాదం 9 మంది దుర్మరణం



కోల్‌కతా: పశ్చిమ బంగాల్‌లో బుధవారం భారీగా అగ్ని ప్రమాదం జరిగింది. కోల్‌కతాలో ఒక హోటల్‌లో భారీగా మంటలు చెలరేగడంతో తొమ్మిది మంది మృతి చెందారని అధికారులు తెలిపారు. మరో ఆరుగురు గాయపడ్డారని పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న అగ్నిమాపక వాహనాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. ఘటనా స్థలంలో దట్టమైన పొగ కమ్ముకోవడంతో పలువురు స్పృహ కోల్పోయారని, వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, మీర్జా గాలిబ్ వీధిలో ఉన్న హోటల్‌లో బుధవారం అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. మృతుల్లో వైద్యం కోసం వచ్చిన బంగ్లాదేశ్ పౌరులు కూడా ఉన్నారు. అగ్నిప్రమాదానికి గల కచ్చితమైన కారణం తెలియాల్సి ఉంది. మంటలను ఆర్పడానికి ఐదు అగ్నిమాపక వాహనాలను రంగంలోకి దించారు. ఘటనా స్థలిలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పోలీసులు, విపత్తు నిర్వహణ శాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

## కేబీఆర్ పార్కు చుట్టూ వన్ వే.. మారిన బస్సు రూట్లు

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, కేబీఆర్ పార్క్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా అమలు చేస్తున్న వన్-వే నిబంధనలతో ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా టీజీఎస్ ఆర్టీసీ చర్యలు చేపట్టింది. ప్రయాణికుల సౌకర్యార్థం ప్రధాన బస్సు రూట్లలో మార్పులు చేస్తూ, స్టాప్‌లు, స్టేజీల వివరాలను అధికారులు మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. మారిన బస్సు రూట్లు, స్టాప్‌ల ఆధారంగా ప్రయాణాలు ప్లాన్ చేసుకోవాలని సూచించారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు బస్సు సర్వీసులు నడిపించేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.సికింద్రాబాద్ నుంచి మణికొండ : సికింద్రాబాద్- బేగంపేట- నాగార్జున సర్కిల్ - ఎల్వీ ప్రసాద్- బసవతారకం హాస్పిటల్- బీఆర్ఎస్ భవన్- ఎమ్మెల్యే కాలనీ- ఒమేగా- అపోలో ఆస్పత్రి- ఫిల్మ్‌నగర్- దర్గా- మణికొండమణికొండ నుంచి సికింద్రాబాద్: మణికొండ- పంచవటికాలనీ, దర్గా- ఫిల్మ్‌నగర్ - జర్నలిస్ట్ కాలనీ-



జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్- అన్నపూర్ణ స్టూడియో- ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్- టీవీ9 (మసీద్)- పంజాగుట్ట పీఎస్- ఆర్‌జే కాలేజీ- పోలీస్ లైన్- ప్లాజా- సికింద్రాబాద్.

# రాజనాలబండ ఆలయాలు మళ్లీ దేవాదాయ శాఖకు



మన ప్రజావాణి చౌడేపల్లి: ఆగష్టు 19



రాజనాలబండలోని శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి, శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాల నిర్వహణ బాధ్యతలు తిరిగి దేవాదాయ శాఖకు అప్పగించారు. అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలం రాజనాలబండ వెంగలపల్లె గ్రామంలోని ఈ రెండు ఆలయాలు గతంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరిధిలో ఉండగా, తాజాగా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా దేవాదాయ శాఖకు అప్పగింత ప్రక్రియ పూర్తయింది.ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నం.446 రెవెన్యూ (ఎండోమెంట్స్--×××) శాఖ, తేదీ 23-07-2026 ఆధారంగా ఆలయాల నిర్వహణ బాధ్యతలను టీటీడీ నుంచి దేవాదాయ శాఖకు బదలాయించారు. ఈ మేరకు బుధవారం ఉదయం అధికారికంగా బాధ్యతల స్వీకరణ జరిగింది.టీటీడీ డిప్యూటీ ఈవో నుంచి అన్నమయ్య జిల్లా దేవాదాయ శాఖ జిల్లా అధికారి ఆలయాల నిర్వహణ బాధ్యతలను స్వీకరించారు. అప్పగింత పత్రాలపై ఇరువురు అధికారులు సంతకాలు చేశారు. దీంతో రాజనాలబండలోని రెండు ఆలయాల పరిపాలన, నిర్వహణ బాధ్యతలు ఇకపై దేవాదాయ శాఖ పర్యవేక్షణలో కొనసాగనున్నాయి.ఆలయాల నిర్వహణ బాధ్యతలు తిరిగి దేవాదాయ శాఖకు రావడంతో భక్తులు, స్థానికుల్లో ఆసక్తి నెలకొంది. ఆలయాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఎస్.హెచ్.జి మహిళలపై జోక్యం ఎందుకు

### . లక్ష్మీదేవి పేట మహిళల ఆగ్రహం.

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):-** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం(రామప్ప) లక్ష్మీదేవి పేట గ్రామంలో ఎస్.హెచ్.జి సంఘాల వ్యవహారాల్లో స్థానిక ఉపసర్పంచ్ అనవసర జోక్యం చేసుకుంటున్నారని మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మహిళా సాధికారత కోసం తీసుకొచ్చిన స్వయం సహాయక సంఘాల్లో రాజకీయ నాయకుల జోక్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. సెర్ప్, మెప్మా నిబంధనల ప్రకారం పూర్తిగా మహిళలే నిర్వహించాల్సిన సంఘాల్లో ఉపసర్పంచ్ తిరుపతి పెత్తనం చేస్తున్నారని ఆరోపించారు.
రుణాల మంజూరు, రికవరీ, సమావేశాల నిర్వహణలో కూడా అడ్డుపడుతూ సంఘాల పనితీరును దెబ్బతీస్తున్నారని వాపోయారు. మంగళవారం జరిగిన వి.ఓ సమావేశంలో కమ్యూనిటీ యానిమేటర్ పై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా హద్దులు దాటి మాట్లాడారని ఫిర్యాదు చేశారు. మేము ప్రభుత్వ నిబంధనల ప్రకారం పని చేస్తుంటే మధ్యలో మీరు ఎవరు అడ్డుచెప్పేది? అని ఉపసర్పంచ్ ను ప్రశ్నించారు. గ్రామాభివృద్ధి కోసం, కుటుంబ ఆర్థిక అభివృద్ధి కోసం పగలు రాత్రి కష్టపడుతున్న తమపై ఇలాంటి రాజకీయ ఒత్తిడి ఏమిటని మండిపడ్డారు.
ఎస్.హెచ్.జి సంఘాలు రాజకీయాలకు అతీతంగా ఉండాలనే ప్రభుత్వ ఆదేశాలను ఉపసర్పంచ్ బుట్టదాఖలు చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటి వరకు స్థానిక ఎమ్మెల్యే , ఎం.పి.పి ఈ విషయంలో ఎందుకు స్పందించలేదని నిలదీశారు. ప్రజా ప్రతినిధులు మహిళల సమస్యలను పట్టించుకోకుండా మౌనం వహించడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎం.పి.డి.ఓ , ఐ.కె.పి అధికారులు వెంటనే స్పందించి సంఘటన స్థలానికి వచ్చి




విచారణ జరపాలని డిమాండ్ చేశారు.
ఉపసర్పంచ్ పై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని, సంఘాల వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అధికారులు తక్షణమే స్పందించకపోతే జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోకో కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సహాయంతో స్వయం ఉపాధి చేసుకుంటున్న తమ జీవితాలతో చెలగాటం ఆడవద్దని వేడుకున్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే గ్రామం ఎదుగుతుందనే స్వయం సహాయక సంఘాల స్ఫూర్తిని దెబ్బతీయవద్దని కోరారు. ఒకవైపు ప్రభుత్వం మహిళా సాధికారత అంటూ నినాదాలు చేస్తుంటే, మరోవైపు స్థానిక నాయకులు అడ్డుపడటం సరికాదన్నారు. సంఘాల బ్యాంకు ఖాతాలు, పాసు పుస్తకాలు, రికార్డుల విషయంలో కూడా ఉపసర్పంచ్ జోక్యం చేసుకుంటున్నారని ఆరోపించారు. మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం, బెదిరించడం లాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఉపసర్పంచ్ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేయకుండా అడ్డుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే పలుమార్లు మౌఖికంగా చెప్పినా ఉపసర్పంచ్ తీరు మారలేదని వాపోయారు. మహిళల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉందని గుర్తు చేశారు. ఓట్లు అడిగేటప్పుడు మహిళల ఇంటింటికి వచ్చిన నాయకులు, ఇప్పుడు సమస్య వచ్చినప్పుడు ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు.
ఎస్.హెచ్.జి సంఘాలను రాజకీయ అడ్డాగా మార్చడాన్ని మహిళా సంఘాలన్నీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు.
అధికారులు వెంటనే జోక్యం చేసుకొని మహిళలకు న్యాయం చేయాలని కోరారు.
లేనిపక్షంలో రాష్ట్ర స్థాయి మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని ప్రకటించారు. మహిళలం అంటే బలహీనులం అనుకోవద్దు, అవసరమైతే పోరాడి అయినా మా హక్కులు సాధించుకుంటామని స్పష్టం చేశారు. చివరగా ఎస్.హెచ్.జి సంఘాలను రాజకీయాలకు అతీతంగా ఉంచి, మహిళలను స్వేచ్ఛగా పని చేసుకునేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ప్రజావాణి వివరణ వీణా ను అడుగుతే ఇూా ను వివరణ అడిగా..సమాదానము రాలేదు

# భార్యకు దొరికిపోయిన ఫోక్ సింగర్ ఈశ్వర్ సాయి: వైరల్ వీడియోతో కలకలం...!

### --రెడ్డి భవన్‌లో రెడ్‌హ్యాండెడ్: ఫోక్ ఆర్టిస్ట్ ఈశ్వర్ సాయి.





**/వేములవాడ నియోజకవర్గం// ఆగస్టు - 19 (ప్రజావాణి)**

వేములవాడ: తెలంగాణ ఫోక్ సంగీతానికి మంచి గుర్తింపు తెచ్చిన ప్రముఖ ఫోక్ ఆర్టిస్ట్ ఈశ్వర్ సాయి ఓ వివాదంలో చిక్కుకున్నారు. మరో మహిళా ఫోక్ ఆర్టిస్ట్‌తో కలిసి ఉన్న సమయంలో భార్య రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.ఈశ్వర్ సాయి భార్య ఇచ్చిన వివరాల ప్రకారం, వేములవాడ మున్సిపల్ పరిధిలోని రెడ్డి భవన్‌లో ఇద్దరు ఫోక్ ఆర్టిస్టులు ఉన్నారన్న సమాచారంతో ఆమె అక్కడికి వెళ్లారు. అక్కడ ఇద్దరినీ చూసిన అనంతరం వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వీడియోలో మంచంపై మహిళా ఫోక్ ఆర్టిస్ట్ కూర్చుని ఉండగా, ఈశ్వర్ సాయి బాత్రూం నుంచి బయటకు వచ్చినట్లు కనిపిస్తోంది.ఈశ్వర్ సాయికి ఇప్పటికే వివాహమై ఓ కుమారుడు ఉన్నట్లు ఆయన భార్య పేర్కొన్నారు. కాగా, ఈశ్వర్ సాయి మరియు ఆ మహిళా ఆర్టిస్ట్ కలిసి నటించిన పలు ఫోక్ సాంగ్స్ ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందాయి.ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టినట్లు సమాచారం.

# ఓట్లు రద్దయినా నో టెన్షన్ రాజధానిలోని మూడు జిల్లాల్లో ఇదే పరిస్థితి



**హైదరాబాద్ :** క్యూర్ (హైదరాబాద్) పరిధిలోని మూడు జిల్లాల్లో దాదాపు సగం ఓట్లు రద్దయినా, నగరవాసుల్లో ఎలాంటి ఆందోళన కనిపించడం లేదు. కిందిస్థాయిలోని నేతలూ ఈ విషయాన్ని చాలా తేలిగ్గా తీసుకుంటున్నారు. సమీప భవిష్యత్తులో హైదరాబాద్?లో ఎన్నికలు లేకపోవడమే అందుకు కారణం. సర్వేలో రద్దయిన ఓట్లను మళ్లీ నమోదు చేయించవచ్చనేదే వారి ప్రధాన ధీమా. మరోవైపు ముసాయిదా జాబితాలోని 71 లక్షల ఓటర్లలో 38 లక్షల మంది మ్యాపింగ్ కాని, వివరాలు సరిగాలేని ఓటర్లకు నోటీసులు ఇవ్వడంపై అధికారులు ముమ్మర కసరత్తు చేస్తున్నారు. సోమవారమే ప్రక్రియ మొదలవ్వాల్సి ఉండగా, నోటీసు ముద్రణలో జాప్యం జరిగిందని, బుధవారం నుంచి నోటీసులు పంపిణీ చేస్తామని అధికారులు వెల్లడించారు.50 శాతం చేరువకు : సనత్‌నగర్, జూబ్లీహిల్స్, ఎల్బీనగర్, తదితర నియోజకవర్గాల్లో ఇప్పటికే 45 శాతం ఓట్లు గల్లంతవగా, నోటీసులకు సరైన సమాధానాలు అందకపోతే మరో 5 శాతం ఓట్లు రద్దవుతాయని అంచనా వేస్తున్నారు. మొత్తంగా అక్టోబరు 19న తుది ఓటరు జాబితా విడుదలయ్యే నాటికి రద్దయిన ఓట్ల శాతం 37.3 శాతం నుంచి 50 శాతానికి చేరుకుంటుందని అధికారులు చెబుతున్నారు. గ్రేటర్ ఎన్నికలే లక్ష్యంగా : అక్టోబరు 19న తుది ఓటరు జాబితా విడుదలవనుంది. ఆ మరుసటి రోజు నుంచే కొత్తగా ఓటరు నమోదు (ఫారం-6), ఓటు రద్దు (ఫారం-7), ఓటరు కార్డులో సవరణ (ఫారం-8) అప్లికేషన్ల పరిశీలన మొదలవుతుందని, దరఖాస్తు చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి నగరవాసులను విజ్ఞప్తి చేస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ క్రమంలోనే వివిధ రాజకీయ పార్టీలు కాలనీల్లో ఓటరు నమోదు ప్రక్రియను చేపట్టేందుకు సిద్ధమయ్యాయి. నవంబరులో జీహెచ్ఎంసీకి ఎన్నికలు జరిగే అవకాశం ఉందని ఆయా పార్టీల నేతలు అంచనా వేస్తున్నారు. ఇప్పటి నుంచే కొత్త ఓటర్ల నమోదు చేయించాలని దాదాపు అన్ని పార్టీలు ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నాయి.కొత్తగా ఓటరు నమోదుకూ సర్-2002 వివరాలు ! : కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలనుకున్నా, బీఎల్‌వోలు అందించిన ఎన్యూమరేషన్ పత్రం తిరిగి ఇవ్వకున్నా, పొరపాటున ఏఎస్‌డీడీ (అనామలీస్) జాబితాలో పేరు వచ్చినా, ఫారం-6 ద్వారా ఓటరుగా దరఖాస్తు చేసుకోవ డానికి ఎన్నికల అధికారులు అవకాశం ఇచ్చా రు. ఇందుకోసం వ్యక్తిగత వివరాలతో పాటు పుట్టిన తేదీ, ఇంటి చిరునామాను ధ్రువీకరించే అధికారిక పత్రాలు అందించాలి. అంతేకాకు ండా సర్-2002 జాబితాలో పేరు ఉంటే ఆ వివరాలు తప్పకుండా నమోదు చేయాలి. లేకపోతే తండ్రి, తల్లి, తాత, నాయనమ్మల్లో ఎవరిదో ఒకరిది ఎస్?ఐఆర్-2002 వివరాలను నమోదు చేయాలి.అంటే కొత్తగా ఓటరు నమోదు చేసుకోవాలన్నా, గత సర్ వివరాలను తప్పక డిక్లరేషన్ పత్రంలో నమోదు చేయాల్సి ఉంటుంది. రాజకీయ పార్టీలు ఈ విధానాన్ని తీవ్రంగా తప్పు పడుతున్నాయి. చాలా మంది ఓటర్లు ఆ వివరాలు లేకపోవడంతోనే ఎన్యూమరేషన్ పత్రాలు తీసుకున్నా వివరాలు నింపి ఇవ్వలేదని, తర్వాత కొత్తగా ఓటు నమోదు చేసుకోవచ్చని భావించా రు. మరి ఇప్పుడు ఆ వివరాలను వారు ఎలా సమర్పిస్తారని రాజకీయ నాయకులు ప్రశ్నిస్తున్నారు. పూర్తి స్థాయిలో విచారణ చేసిన తర్వాతే ఓటు హక్కు కల్పించే పరిస్థితుల్లో సర్-2002 వివరాలు ఇవ్వాలన్న నిబంధనను వెనక్కి తీసుకోవాలని పార్టీలు కోరుతున్నాయి.

# సైబర్ బాధితులకు అండగా యంగ్ ఇన్వెస్టిగేటర్ - ఉచితంగా టెక్నాలజీ సాయం చేస్తున్న ప్రగదీశ్



**హైదరాబాద్ :** డిజిటల్ యుగంలో సోషల్ మీడియా ఎంత ఉపయోగపడుతోందో అంతకంటే ఎక్కువ ముప్పు తెచ్చిపెడుతోంది. ముఖ్యంగా మార్ఫింగ్ ఫోటోల బారినపడి ఎంతోమంది మహిళలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి వారందరికీ అండగా నిలుస్తున్నాడు ఆ యువకుడు. బెంగళూరులో సాఫ్ట్‌వేర్ సంస్థను నడపుతూనే మరోవైపు సైబర్ బాధితులకు ఉచితంగా సాంకేతిక సాయం అందిస్తున్నాడు. అసలు అతనికి ఈ ఆలోచన ఎలా వచ్చింది ? మరిన్ని విషయాలు ప్రగదీశ్ గురుమూర్తి మాటల్లోనే విందాం.ప్రశ్న : అసలు ప్రగదీశ్ గురుమూర్తి ఎవరు అంటే ఏం చెప్తారు? మీ సంస్థ స్థాపించడానికి ముఖ్య ఉద్దేశ్యం ఏంటి?ప్రగదీశ్ : నేను ప్రగదీశ్ గురుమూర్తి. జెట్‌పిక్ సంస్థ వ్యవస్థాపకుడిని. నేను బెంగళూరులో బౌటెక్స్ అనే హ్యాకర్ల సైబర్ సెక్యూరిటీ నిపుణుల కమ్యూనిటీని నడుపుతున్నాను. స్టార్టప్‌లకు ఏఐ మోడల్స్‌పై శిక్షణ ఇస్తున్నాను. అతిపిన్న వయసులో సైబర్ సెక్యూరిటీ కంపెనీని ప్రారంభించినందుకు గాను నేను వరల్డ్ రికార్డ్స్ గుర్తింపు పొందాను. నేను తమిళనాడు ప్రభుత్వానికి సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేటర్, అడ్వైజర్‌గా పనిచేశాను. ఇప్పటి వరకు పోలీసులకు సుమారు 100కు పైగా కేసుల్లో సహాయం అందించాను. నేను ఇంజినీరింగ్?లో ఇంటర్?నెట్? ఆఫ్? థింగ్స్?లో సైబర్ సెక్యూరిటీ, బ్లాక్‌చైన్ టెక్నాలజీ పూర్తి చేశాను. అయితే ఈ సైబర్ విషయాలన్నీ నేను కాలేజీలో చేరకముందే నేర్చేసుకున్నాను.ప్రశ్న : మీకు ఈ రంగంపై ఆసక్తి ఎలా కలిగింది. మిమ్మల్ని ప్రేరేపించిన అంశం ఏంటి?నేను పాఠశాలలో చివరి బెంచీ విద్యార్థిని. మా అక్క కంప్యూటర్ క్లాసులకు వెళ్లేటప్పుడు నేను తనతో పాటు వెళ్లేవాడిని, అలా కంప్యూటర్లపై ఆసక్తి పెరిగింది. 9వ తరగతిలోనే డీసీఏ, హెచ్?డీసీఏ కోర్సులు పూర్తి చేశాను. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రేరణతో రోబోటిక్స్ అండ్? ఆటోమేషన్ రంగంలో ప్రయోగాలు చేశాను. ఒక ఎగ్జిబిషన్‌లో 'రాస్ప్‌బెర్రీ పై' గురించి తెలుసుకున్నప్పుడు, అది హ్యాకింగ్ అండ్? సైబర్ సెక్యూరిటీ కోసం వాడవచ్చని తెలిసి, ఆ రంగంపై ఆసక్తి పెంచుకుని 3-4 ఏళ్ల పాటు దానిపై అధ్యయనం చేశానీసీఆర్?ఏ అనేది ఒక బృందం. నా ఆసక్తితో మేము రెండు సంవత్సరాల క్రితం స్టార్ట్ అయ్యాం. డార్క్ వెబ్‌లో జరిగే నేరాలు ఉదాహరణకు నకిలీ పాస్‌పోర్ట్‌లు, ఫేస్ ఐడి వంటి వాటి గురించి పరిశోధించడం ప్రారంభించాం. ఈ నేరాలు ఎలా జరుగుతున్నాయో డాక్యుమెంట్ చేసి ప్రభుత్వానికి అందజేస్తాం. తద్వారా వాటిని నివారించడం సులభం అవుతుంది. ప్రస్తుతం మేము మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం.ప్రశ్న : మీ ఆవిష్కరణ మిగతా వాటి కంటే ఎలా భిన్నమైనది మహిళల ఫోటోలు లేదా వీడియోలు ఇంటర్నెట్‌లో లీక్ అయినప్పుడు, వాటిని తొలగించడానికి సాధార ణంగా చాలా సమయం పడుతుంది. సాధారణంగా పోలీసులు మనం ఇచ్చిన లింక్‌లను మాత్రమే తొలగిస్తారు, కానీ ఆ వీడియోలు అప్పటికే ఇతర వెబ్‌సైట్‌లకు వ్యాపించి ఉంటాయి. అందుకే మేము మొత్తం ఇంటర్నెట్‌ను స్కాన్ చేసి, ఆ వీడియోలు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి ఆటోమేటిక్‌గా తొలగించే పరిష్కారాన్ని కనిపెట్టాం.ప్రశ్న : ఇప్పటి వరకు మీ విజయగాథలు ఏంటి నేను వరల్డ్ రికార్డ్ హోల్డర్‌గా గుర్తింపు పొందాను. 100కు పైగా కేసుల్లో పోలీసులకు సహాయం చేశాను. సుమారు 7,000 మంది విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై శిక్షణ ఇచ్చాను. గత ఐదారు ఏళ్లుగా విద్యార్థులకు ఉచితంగా అవగాహన కల్పిస్తున్నాను. భారత ఆదాయపు పన్ను శాఖతో కలిసి పనిచేయడం నాకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నాను.ప్రశ్న : ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే, మీ ఏజెన్సీ సహాయం ఎలా పొందాలి?ఇది రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి పోలీసు ప్రొసీజర్ రెండోది మీరు నేరుగా మమ్మల్ని సంప్రదించవచ్చు. బాధితులు ముందుగా పోలీసులకు ఫిర్యాదు చేసి ఎఫ్?ఐఆర్? కాపీని పొందాలి. ఆ తర్వాత మాకు సమాచారం అందిస్తే, మేము వెంటనే చర్యలు తీసుకుంటాం. మేము ఇంటర్నెట్‌ను స్కాన్ చేసి, ఆ వీడియో ఎక్కడి నుంచి మొదలైంది ? ఎక్కడెక్కడ ఉందో గుర్తించి 24 గంటల్లోనే తొలగిస్తాము. ఇప్పటి వరకు మేము 500కు పైగా వీడియోలను తొలగించాం. మీరు రిపోర్ట్ చేసిన తర్వాత వీలైనంత త్వరగా మేము చర్యలు తీసుకుంటున్నాం.ప్రశ్న : ఈ ప్రయాణంలో మీరు ఎదుర్కొన్న అడ్డంకులు ఏమిటి?సాఫ్ట్‌వేర్ తయారు చేయడం మాకు పెద్ద కష్టం కాలేదు. కానీ వెబ్‌సైట్స్, ప్రైవేట్ టెలిగ్రామ్ ఛానెల్స్, డిస్కార్డ్ గ్రూపులలో లీక్ అయిన వీడియోలను గుర్తించడం పెద్ద సవాలుగా ఉండేది. కానీ ఇప్పుడు మేము ఏ ప్లాట్‌ఫారమ్‌లోనైనా వీడియోలను గుర్తించి తొలగించగల సాంకేతికతను అభివృద్ధి చేశాం.

# ప్రైవేటు స్కూల్ ప్రిన్సిపల్ హత్య కేసులో బిగ్‌ట్విస్ట్‌హత్య చేసింది పదో తరగతి విద్యార్థులే



**నల్గొండ జిల్లా:** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జేబీ కాలనీకి చెందిన నాగార్జున పబ్లిక్? స్కూల్? ప్రిన్సిపల్? కె.రూపారెడ్డి, ఈ నెల 11న దారుణ హత్యకు గురయ్యారు. ఇద్దరు పదో తరగతి విద్యార్థులే ఈ దారుణానికి పాల్పడ్డారని తెలుస్తోంది. కేసుకు సంబంధించి జిల్లా ఎస్పీ ఆదేశాలతో డీఎస్పీ శ్రీనివాసరావు నేతృత్వంలో మూడు ప్రత్యేక బృందాలు దర్యాప్తు ముమ్మరం చేశాయి. సుమారు 80 మందిని విచారించిన అనంతరం, కొండమల్లేపల్లి మండలంలోని రెండు తండాలకు చెందిన విద్యార్థులు ఈ ఘాతుకానికి పాల్పడారని పోలీసులు గుర్తించారు.ఆ రాత్రి ఏం జరిగిందంటే? : పదో తరగతి విద్యార్థులే రూపారెడ్డిని హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. డబ్బుల కోసమే ఇద్దరు పదో తరగతి విద్యార్థులు హత్య చేసినట్లు ఒప్పుకున్నారు. మాస్క్?, హుడీ ధరించి ఈనెల 11న రూపారెడ్డి ఇంటి వద్దకు వెళ్లాడు. ఒక విద్యార్థి ఇంట్లోకి వెళ్లి రూపారెడ్డిని డబ్బులు ఇవ్వాలని బెదిరించగా ఆమె ప్రతిఘటించారు. ఈ క్రమంలో మాస్క్? ఊడిపోవడంతో విద్యార్థిని గుర్తించి రూపారెడ్డి కేకలు పెట్టారు. దీంతో గుర్తింపు బయటపడటంతో రూపారెడ్డిని వెంట తీసుకెళ్లి కత్తితో పొడిచారు. ఇంట్లో రూ.2.20 లక్షల తీసుకుని బయట ఉన్న విద్యార్థికి రూ.40 వేలు ఇచ్చినట్లు బాధితుడు తెలిపాడు.పోలీసులు గుర్తించారు. ఈ కేసులో అనుమానంత రోజులు సెలవులు ఉండటంతో రూపారెడ్డి భర్తతో కలిసి హైదరాబాద్ వెళ్లారు. భర్తకు అక్కడ పని ఉండటంతో ఆమె ఆగస్టు 11న ఉదయం ఒక్కరే కొండమల్లేపల్లికి తిరిగి వచ్చారు. అనంతరం పాఠశాలకు వెళ్లి విధులకు హాజరయ్యారు. సాధారణంగా సాయంత్రం 6.30 గంటల వరకు పాఠశాలలోనే ఉండేవారని తెలుస్తోంది. ఆగస్టు 11వ తేదీన తమ ఇంటికి స్నేహితులు వస్తున్నారని చెప్పి, సాయంత్రం 5.25 గంటల సమయంలోనే పాఠశాలకు సమీపంలోని తన ఇంటికి వెళ్లారు.పలుమార


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com